వైభవంగా సామూహిక కుంకుమార్చన



యాకుత్‌పురా: హరిబౌలీ గజనన వ్యాయామ శాల మాత్రేశ్వరీ పోచమ్మ, మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించిన కుంకుమార్చనలో 220 మంది మహిళలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కెడాల దినేష్, శ్రావణ్, గోపాల్ యాదవ్, అజయ్, శ్రీధర్, రవీందర్, ప్రభునాథ్, ప్రకాష్, విఠల్ రావు, సాయితేజ, శ్రీనివాస్, అభినవ్, వేద్‌సాయి, అర్చకులు రంగానాథ్ పాల్గొన్నారు.

సన్మానం



పదవీ విరమణ చేసిన నాగేందర్ దంపతులను సన్మానిస్తున్న ఏసీపీ సుధాకర్

సంతోష్‌నగర్: కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాగేందర్ పదవీ విరమణ చేయడంతో మంగళవారం వీడ్కోలు పలికారు. చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై నాగేందర్ దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..అంకితభావంతో పని చేసిన వారి సేవలు ఎల్లప్పుడు గుర్తిండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్, ఎస్సైలు కృష్ణకాంత్, రాజు, అనిత, వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ప్రారంభం



శాలిబండ: పాతబస్తీలోని కులీ కుతుబ్ పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సెలింగ్ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ పి.పరమేశ్వరి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ వంశీ విక్రం తెలిపారు. ఈ ఎంసెట్ కౌన్సెలింగ్ జూలై 1 నుంచి 8వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. మంగళవారం 640 మంది విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. విద్యార్థులు అన్ని సర్టిఫికెట్లు, జిరాక్స్‌లతో ఎంసెట్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు.

లోద్ కులస్తుల సంక్షేమానికి కృషి



అబిడ్స్: లోద్ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని అఖిల భారతీయ లోద్, లోధి, లోద్ మహా సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌సింగ్ లోద్ పేర్కొన్నారు. మంగళవారం ధూల్‌పేట్‌లో జరిగిన లోద్ కులస్తుల సమావేశంలో ఆనంద్‌సింగ్ లోద్‌ను తెలంగాణ రాష్ట్ర లోద్ మహాసభ నూతన అధ్యక్షుడిగా నియమించారు. జాతీయ అధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ ఎమ్మెల్యే విపిన్‌కుమార్ లోద్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆనంద్‌సింగ్ లోద్ మాట్లాడుతూ..ధూల్‌పేటతో పాటు తెలంగాణ నలుమూలలా లక్షలాది మంది లోద్ కులస్తుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లోధి మహాసభ ఉత్తరప్రదేశ్ ఇన్‌చార్జి హరిపాల్ లోధి, కోశాధికారి రాకేష్ లోధి, ఉత్తరప్రదేశ్ ప్రధాన కార్యదర్శి విజయకుమార్ లోధి, దీపక్ సింగ్, దినేష్ సింగ్ శైలేందర్ సింగ్, విశాల్ సింగ్, రాజేష్ సింగ్, పృథ్వీర్ సింగ్, శివసింగ్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సహజం



గన్‌ఫౌండ్రీ: ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సహజమని టీఎస్జీటీఎస్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్ పేర్కొన్నారు. విద్యాశాఖలో పదవీ విరమణ పొందిన పలువురు ఉద్యోగులను మంగళవారం ఘనంగా సత్కారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రతి ఉద్యోగి దాదాపు 30 ఏళ్లకు పైగా వారు విధులు నిర్వహించే కార్యాలయాల్లో తోటి ఉద్యోగులు స్థానిక ప్రజల ప్రేమానురాగాలే వారికి జీవితాంతం గుర్తుంటాయన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా డీఈఓ రోహిణి ఉద్యోగులను సత్కరించి అభినందించారు. విజయలక్ష్మి, రామకృష్ణారెడ్డి, ఉమాదేవి, రేణుకా, రమాకాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



బోనాలు (ఫైల్)



లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయం

ఆషాఢం..అమ్మకు ప్రీతిపాత్రం

ఆషాఢంలో అమ్మవార్లకు బోనాల సమర్పణ అనాధిగా వస్తున్న ఆచారం

- సంప్రదాయం, శాస్త్రీయతల కలబోతగా వేడుకలు

చాంద్రాయణగుట్ట: ఆషాఢ మాసం మహంకాళమ్మకు ఎంతో ప్రీతిపాత్రం. గ్రామ పొలిమెరలలో ఉండే అమ్మవార్లకు ఈ మాసంలో భక్తులు బోనం సమర్పించడం అనాధిగా వస్తుంది. ఆది పరాశక్తిని మాఘ, చైత్ర, అశ్వయుజ, ఆషాఢ మాసాల్లో పూజించాలని పురాణాలలో ఉంది. అందులో భాగంగానే తెలంగాణ ప్రాంతంలో సమస్త జగత్తుకూ మూలాధారమైన అమ్మవారిని బోనాల పేరుతో వైభవంగా పూజిస్తారు.

సంప్రదాయం..శాస్త్రీయతల కలబోత బోనాల పండుగ..

ఆషాఢ మాసంలో కలరా, మలేరియా లాంటి అంటువ్యాధులు త్వరగా వ్యాపిస్తుంటాయి. అంటువ్యాధులు, ప్రకృతి వైపరీత్యాలు రాకుండా చూడాలని అమ్మవార్లను వేడుకొని భక్తులు బోనాలు సమర్పిస్తారు. ఈ బోనాలలో ఆచారం, సంప్రదాయంతో పాటు శాస్త్రీయ కారణాలు కూడా ఉండడం మరో విశేషం. బోనాల సందర్భంగా మహిళలు కాళ్లకు రాసుకునే పసుపుతో వానాకాలంలో అరికాళ్లు చెడకుండా ఉంటాయి. దీంతో పాటు ఈ పండుగకు అలంకారంగా ప్రతి ఇంటి గుమ్మాలకు, వీధి వీధికి వేపాకు మండలు కడుతారు. ఆ వేపాకులో ఉండే గుణం ద్వారా క్రిమీ కీటకాలు నాశనం అవడంతో పాటు అంటు వ్యాధులు కూడా దరిచేరవు.

మూడు అంతస్తులుగా..

బోనం అలంకరణతో కూడా మానవ జీవన విధానాన్ని పోల్చుతారు. బోనాన్ని మూడు అంతస్తులుగా పేరుస్తారు. మొదటగా కుండలో ఉడకబెట్టిన అన్నం, బెల్లం, పెరుగు, వేపాకులు పెట్టి..దానిపైన పులుసు (సాకనీరు)..దానిపైన వేపాకులు పెట్టి దీపం ఏర్పాటు చేస్తారు. కాగా బోనాన్ని మానవ శరీరంగా..అన్నాన్ని ఆత్మ నైవేద్య ప్రసాదంగా బొట్లు మనిషికి ఉండే అలంకరణగా మధ్యలో ఏర్పాటు చేసే వేపాకులు మనిషి జీవితంలోని అనుభవాలకు ప్రతిరూపంగా కూడా భావిస్తారు.



సింహవాహిని మహంకాళి

అక్కలకు రక్షణగా తమ్ముడు..

గ్రామ పొలిమెరలలో ఉండే మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ తదితర అక్కా చెల్లెళ్లను అంటుకునే తమ్ముడు పోతరాజు ఉంటాడు. అమ్మవారికి నైవేద్యం అర్పించేటప్పుడు దుష్ట శక్తులు రాకుండా పోతరాజు చేతిలో ఉన్న కొరడాతో తరముతూ మాతకు బోనం సమర్పించే వరకు రక్షకుడిగా ఉంటారు. ఈ తంతు ఎంతో పవిత్రంగా కొనసాగుతుంది. బోనాల రోజున స్త్రీలు తలస్నానం చేసి, పరిశుభ్రమైన వస్త్రాలు ధరించి, బోనం తయారు చేసి తలపై పెట్టుకొని వెళ్లి సమర్పిస్తారు. శక్తి స్వరూపిణైన మహంకాళికి భక్తిశ్రద్ధలతో భోజనాన్ని తాము మొక్కుకున్న రీతిలో సమర్పించుకోవడాన్నే బోనాలు అంటారు.

భాగ్యనగరంలో దశాబ్దాలుగా..

భిన్న సంస్కృతుల మేళవింపుగా నిలిచిన భాగ్యనగరంలో బోనాల వేడుక దశాబ్దాల నుంచి ఘనంగా కొనసాగుతూ వస్తుంది. అమ్మవారిని ప్రసన్నం చేసుకునేందుకు నిర్వహించే ఈ ఆషాఢ బోనాల ఉత్సవాల్లో ఎన్నో విశిష్టతలు నెలకొని ఉన్నాయి. ఒక్కో ఘట్టంలో ఒక్కో విశ్వాసం ఉంటుంది. డప్పుల దరువులు, తప్పెట మోతలు, పోతరాజుల విన్యాసాలు, ఫలహారపు బండ్ల ఊరేగింపు, బంధువుల సందడి, బోనాల అలంకరణ, ఆడపడుచుల ఆనందం, సంప్రదాయ వస్త్రాధారణ, పోతరాజుల వీరంగాలు, శివసత్తుల చిందులు, యువకుల కోలాహలం ఇలా ఈ పండుగకు ఉన్న ప్రత్యేకతలు అన్నీ ఇన్నీ కావు.

తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక కోట బోనాలు



పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులతో రాజువస్తాద్ తదితరులు

గోల్కొండ: గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలు తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని గోల్కొండ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎస్.రాజువస్తాద్ అన్నారు. మంగళవారం గోల్కొండ కోటలోని మెయిన్‌గేట్ వద్ద కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బోనాల జాతర నిర్వహణలో పోలీసులకు పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు నాలుగు దశాబ్దాల నుంచి తమ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈసారి జరుగుతున్న బోనాలకు భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారన్నారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని తాము త్వరలోనే దేవాదాయ శాఖ అధికారులను కలవనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆబేద్, అక్బర్, దయానంద్, అశోక్‌కుమార్, రాంబాబుయాదవ్, పెంటయ్య, ఇలియాస్ ఆలీ, ఆజామ్‌ఖాన్ తదితరులున్నారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం టోలిచౌకీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అడ్డంకిగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. టోలిచౌకీ చౌరస్తా వద్ద వర్షపు నీరు నిలిచిపోతుందని ఈ కారణంగా టోలిచౌకీ నుంచి మెహిదీపట్నం, షేక్‌పేట్ వైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని నిలిచి ఉన్న వర్షపు నీటి కారణంగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టోలిచౌకీ చౌరస్తా వద్ద వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నానల్‌నగర్, షేక్‌పేట్ చౌరస్తా, బంజారి దర్వాజా తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయన్నారు. ఈ ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చూడాలన్నారు. సమావేశంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, హారూన్‌ఫరాన్, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ తదితరులున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో సంసిద్ధత ముఖ్యం



బ్లూకోల్ట్స్ వాహనాలను పరిశీలించి సిబ్బందికి కౌన్సెలింగ్ ఇస్తున్న డీసీపీ శిల్పావల్లి

నాంపల్లి: శాంతిభద్రతల పరిరక్షణలో సంసిద్ధత ముఖ్యమని మధ్య మండలం డీసీపీ పేర్కొన్నారు. మంగళవారం నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లో మధ్య మండలం పరిధిలోని పది పోలీస్‌స్టేషన్లలో పనిచేసే 20 పెట్రోల్ కార్లు, 31 బ్లూకోల్ట్ బైక్‌లను పరిశీలించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన వాహనాల పరిస్థితి బాగుందని సిబ్బందిని ప్రశంసించారు. అలాగే సిబ్బంది పనితీరుపై దృష్టి సారించారు. అలాగే యాంటీ డిసెక్రేషన్ డ్రిల్ పరికరాలు, ప్రథమ చికిత్స వస్తు సామగ్రి లభ్యత, వాటి కార్యాచరణ, సీపీఆర్‌ను నిర్వహించడం, అగ్నిమాపక యంత్రాలను ఆపరేట్ చేయడంలో సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. 112 అత్యవసర కాల్స్‌పై అశ్రద్ధ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మధ్యమండలం పోలీస్‌స్టేషన్లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ విభాగం ఫోన్ నెంబర్ల మార్పు

లంగర్‌హౌస్: విద్యుత్ శాఖలో ఫోన్ నెంబర్లు మారాయి. అధికారుల ఫోన్ నెంబర్లతో పాటు 24 గంటలు అందుబాటులో ఉండే కార్యాలయాలు, విద్యుత్ ఫీడర్లకు పాత ఫోన్ నెంబర్ల స్థానంలో నూతన నెంబర్లు కేటాయించారు. వినియోగదారులు గమనించి నూతన ఫోన్ నెంబర్లలో ఫిర్యాదులు, ఇతర సమస్యల కోసం సంప్రదించాలని అధికారులు కోరారు.

మెహిదీపట్నం డివిజన్ పరిధిలో మంగళవారం నుంచి అందుబాటులో వచ్చిన నూతన ఫోన్ నెంబర్ల వివరాలు ఇలా..

ఎఫ్ఓసీ అధికారి కార్యాలయం..

గోల్కొండ	- 8712470016
లంగర్‌హౌస్	- 87124 70013
షేక్‌పేట్	- 87124 70017
మెహిదీపట్నం	- 87124 69993
రేతిబౌలి	- 87124 69997
సూర్యనగర్	- 87124 69998
మాసబ్‌ట్యాంక్	- 87124 69996
ఏసీ గార్డ్స్	- 87124 70025
ఆసిఫ్‌నగర్	- 87124 70023
విజయ్‌నగర్ కాలనీ	- 7124 70021

సీబీడీ అధికారులు..

సాయిమోహన్(ఏడీఈ)	- 87124 69984
గోపీకృష్ణ తేజ	- 87124 69989
ఎండీ రఫీ	- 87124 69985
జెవిఎస్ నాగ చైతన్య	- 87124 69987
రాహుల్ ప్రసాద్	- 87124 69990
రవి కిషోర్	- 87124 69986

విద్యుత్ శాఖ అధికారులు..

ఏసీ గార్డ్స్ ఏడీఈ	- 87124 69980
గోల్కొండ ఏడీఈ	- 87124 69975
మాసబ్‌ట్యాంక్ ఏడీఈ	- 87124 69971

స్థానిక ఏఈ అధికారి ఫోన్ నెంబర్లు..

ఏసీ గార్డ్స్	- 87124 69983
విజయనగర్ కాలనీ	- 87124 69982
ఆసిఫ్‌నగర్	- 87124 69981
గోల్కొండ	- 87124 69976
లంగర్‌హౌస్	- 87124 69979
షేక్‌పేట్	- 87124 69978
మాసబ్‌ట్యాంక్	- 87124 69974
మెహిదీపట్నం	- 87124 69973
రేతిబౌలి	- 87124 69972
సూర్యనగర్	- 87124 69991

పదో మొహర్రం ఊరేగింపునకు ఏనుగును రప్పించాలి



నదీమ్‌కు లెటర్ అందజేస్తున్న ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్: పదో మొహర్రం సంతాప దినాలను పురస్కరించుకొని ఈనెల 6న నిర్వహించే బీబీకాఆలం సామూహిక ఊరేగింపు ఏనుగును వెంటనే రప్పించాలని బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ కోరారు. ఈ మేరకు ఏనుగును రప్పించాలని కోరుతూ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అధికారికంగా రాసిన లెటర్‌ను అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్‌కు మంగళవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదో మొహర్రం సందర్భంగా డబీర్‌పురాలోని బీబీకా అలావా నుంచి అంబారీపై బీబీకా ఆలం సామూహిక ఊరేగింపు కొనసాగుతుందన్నారు. తన వినతి మేరకు వెంటనే ఏనుగును రప్పించడానికి ఆదేశాలు జారీ చేశారన్నారు.

'ఆధునిక వైద్య సేవలందిస్తున్నాం'



ఎవిట ఫెర్నండెజ్

అబిడ్స్: ఫెర్నండెజ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య రంగంలో ఆధునిక వైద్య సేవలందిస్తున్నట్లు ఆసుపత్రి ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎవిట ఫెర్నండెజ్ పేర్కొన్నారు. బొగ్గులకుంటలోని ఫెర్నండెజ్ ఆసుపత్రిలో డాక్టర్స్ డే వేడుకల సందర్భంగా ఆమె ప్రసంగించారు. నిత్యం ప్రాణాలను ప్రపంచంలోకి తెస్తూ కుటుంబాల్లో ఆనందాలను నింపుతున్న వైద్యుల పోరాటం ఎంతో గొప్పదన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమె సత్కారం చేశారు.

సత్కారం

అఫ్జల్‌గంజ్: పవిత్రమైన అధ్యాపక వృత్తిని ఎంచుకుని విద్యార్థులను చైతన్యపరచడం పూర్వజన్మ సుకృతమని కేశవ మెమోరియల్ విద్యాసంస్థల కార్యదర్శి అన్నదానం సుబ్రహ్మణ్యం అన్నారు. కళాశాల తెలుగు విభాగాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఊట్కూరు కాళింది ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నారాయణగూడలోని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్నతనం నుంచి కాళిందికి తెలుగంటే ఎంతో ఇష్టమన్నారు. వృత్తి, ప్రవృత్తి ఒకటే కావటంతో ఉద్యోగాన్ని ఆస్వాదిస్తూ విద్యార్థులకు ఇష్టమైన అధ్యాపకురాలు అయ్యారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమెను తోటి అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉమాదేవి, అనీష్, శ్రద్ధ పాల్గొన్నారు.



టూరిజం అభివృద్ధికి కృషి



కొత్త ఏసీ బస్సును ప్రారంభిస్తున్న పటేల్ రామ్ రెడ్డి

చార్మినార్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల టూరిజం శాఖ గుర్తింపు పొందిన హైదరాబాద్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త టూరిజం బస్సును తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (టీజీటీడీసీ) చైర్మన్ పటేల్ రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. హైదరాబాద్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.మారుతి మాట్లాడుతూ..డొమెస్టిక్ హాలిడే టూర్ ప్యాకేజీలను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రారంభోత్సవానికి ముందుగా ఎం.మారుతి దంపతుల ఆధ్వర్యంలో చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఏసీ బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎన్ఎఫ్‌హెచ్‌సీ సలహాదారుగా భానుచందర్



యాకుత్‌పురా: నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ (ఎన్ఎఫ్‌హెచ్‌సీ) జాతీయ సలహాదారుగా బీఎస్ఐటీ సీఈఓ గరిగెల భానుచందర్ నియమితులయ్యారు. మంగళవారం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ మోహన్ మాట్లాడుతూ..తమ ఫౌండేషన్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు భానుచందర్‌ను నియమించి సంస్థ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. భానుచందర్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఫౌండేషన్ చైర్మన్ మోహన్, అధ్యక్షుడు డాక్టర్ శంకర్, ప్ర కార్యదర్శి జయకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగం



చార్మినార్: రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగం పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన మహాయాగంలో ఆలయ కమిటీ ప్రతినిధి గాజుల ప్రవీణ్ కుమార్, దివ్య సుజాత దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. 21 రోజుల పాటు కొనసాగే మహాయాగం ఈనెల 18వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇందులో భాగంగా హంపి పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయాన్ని సందర్శించనున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించనున్నారని ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు.

ప్రసాదం పంపిణీ



ప్రసాదం పంపిణీ చేస్తున్న కామెళ్ల మురళీమోహన్ తదితరులు

గోల్కొండ: రెండవ ప్రపంచ యుద్ధ సైనికుడు, తమ కుటుంబ పెద్ద అయిన కామెళ్ల జంగయ్య పేరుమీద ప్రతి యేటా భక్తులకు అన్నదానంతో పాటు ప్రసాద వితరణ చేస్తున్నామని రాందేవ్‌గూడకు చెందిన కామెళ్ల మురళీమోహన్ అన్నారు. రాందేవ్‌గూడ వద్ద ఆయన ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..తమ కుటుంబం మొత్తం గోల్కొండ మహంకాళి అమ్మవారి భక్తులమన్నారు. తాము ప్రతి యేటా ఆషాఢ మాసం బోనాల సందర్భంగా గోల్కొండలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కామెళ్ల రాధిక తదితరులున్నారు.

ముఖేష్ గౌడ్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న విక్రమ్ గౌడ్ తదితరులు

అబిడ్స్: మాజీ దివంగత మంత్రి ముఖేష్ గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎంజే మార్కెట్‌లోని ఆయన నివాసంలో ముఖేష్‌గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖేష్ గౌడ్ చేసిన సేవలు కొనియాడారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



ఆసిఫ్‌నగర్‌లో వైద్యులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సుల్తాన్‌బజార్: వైద్యులు మానవతా దృక్పథంతో వైద్యం అందించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ బానుశాలి అన్నారు. మంగళవారం కోఠిలోని ఐఎంఏ ఆడిటోరియంలో వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన వైద్యులను సన్మానించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథరెడ్డి, కార్యదర్శి డాక్టర్ అశోక్, ట్రెజరర్ డాక్టర్ దయాల్ సింగ్, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ నందుకుమార్‌రెడ్డి, కిషన్, డాక్టర్ ప్రయాంక, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ గట్టు శ్రీనివాసులు, డాక్టర్ సాయి రామ్ పాల్గొన్నారు.

డాక్టర్ సిద్ధార్థ మర్దాకు ఉత్తమ సేవా అవార్డు..

గోల్కొండ: రోగులకు సేవలు చేయడం తమకు దేవుడు ఇచ్చిన వరం అని ప్రీమియర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ మర్దా అన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ డాక్టర్స్ ఫోరం వారు మంగళవారం ఘనంగా డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ మర్దాకు ఉత్తమ సేవా అవార్డును అందించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి షేక్ అమీద్ పటేల్ ఆయనను సన్మానించారు.



కోఠిలో ఐఎంఏ ఆడిటోరియంలో..



డాక్టర్ సిద్ధార్థ మర్దాను సన్మానిస్తున్న దృశ్యం

నారాయణ స్కూల్‌లో..

విజయనగర్‌కాలనీ: ఆసిఫ్‌నగర్ నారాయణ ఈటెక్నో పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డేను నిర్వహించారు. స్థానిక మాట్రిక్స్ హాస్పిటల్ వైద్యులు పాఠశాలలో వైద్య సదస్సు నిర్వహించి విద్యార్థులు ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షీరీన్, డాక్టర్ రాజారావు, వంశీ తదితరులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శశికళ, వైస్ ప్రిన్సిపాల్ షమీన్, లుక్మా, సనా, ఎఒ.సుదర్శన్, ఫిజికల్ డైరెక్టర్ గోపి పాల్గొన్నారు.